

# పెద్దలకు మాత్రమే

శ్రీశైలమూర్తి

## ఫాస్ట్ పిచ్

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

## సెంటర్ సెన్సేషన్

కాలింగ్ బెల్ మోగింది.

రజని తలుపుతీసింది. వచ్చింది శివరాం.

ట్యూషన్ చదువుతున్న పిల్లలిద్దరూ 'డాడీ' అంటూ పరిగెత్తుకుని వెళ్ళి తండ్రిని చుట్టుకుపోయారు ఆప్యాయంగా.

ట్యూషన్ మాస్టరు సుధాకర్ లేచి విష్ చేశాడు.

"కూర్చోండి! ఎలా సాగుతోంది వీళ్ళ చదువు?" శివరాం అడిగాడు.

"నో ప్రాబ్లంసర్! తెలివైన పిల్లలు కదా!" సుధాకర్ నవ్వాడు.

"నేను కాఫీ తెస్తాను" రజని లోనికి వెళ్తుంటే సుధాకర్ వారించాడు.

"ఇప్పుడే మీ వద్దులెండి. నేను వెళ్ళొస్తాను. మరి... రేపు సెలవు. రమ్మంటారా?" సుధాకర్ అడిగాడు.

రజని ఓ క్షణం ఆలోచించి "సుధాకర్! పిల్లలు జూ చూస్తామని సంబరపడుతున్నారు. రేపు తీసుకెళ్ళరాదూ ప్లీజ్!" అడిగింది.

"తప్పకుండా! రేపు మార్నింగ్ వస్తాను!" సుధాకర్ వెళ్ళిపోయాడు.

రజని, శివరాం అన్యోన్య దంపతులు. వారికిద్దరు పిల్లలు. శివరాంకి ఒక పెద్ద ట్రావెల్ ఏజెన్సీ ఉంది. నెలలో పది హేనురోజులు విదేశీ పర్యటనల్లోనే ఉంటాడు.

* * *

రాత్రి పదవుతోంది.

పిల్లల్ని నిద్రపుచ్చి బెడ్‌రూంలోకి వచ్చింది రజని.

శివరాం వీడియోలో బ్లూ ఫిలిం చూస్తున్నాడు. రజని డ్రస్సింగ్ టేబుల్ దగ్గర ఆగింది ఓ క్షణం, తన అందానికి మెరుగులు దిద్దుకోవటానికి.

"కొత్త కాసెట్. నిన్నే సింగపూర్లో కొన్నాను" శివరాం చెప్పాడు. అద్దంలో రజనికి కనిపిస్తోంది 'నీలి'చిత్రం.

శివరాం ఓ క్షణం రజనివంక చూశాడు. పెళ్ళయి పదేళ్ళయినా అదే మత్తెక్కించే, మతి పోగొట్టే అందం. మత్తెక్కించే కళ్ళు, అందమైన ముక్కు, కోరికల్ని నిక్షిప్తం చేసుకున్న పెదవులు—వీటికి తోడు, ఇద్దరు పిల్లలు పుట్టినా, ఇంచి కూడా తేడారాని ఫిగర్, డాంప్సిల్ వేలాంటి మెడమీదనుంచి చూపుని కిందకి జారిస్తే, పల్చటి నైటీలోంచి పొగరుగా సవాలుచేసే బ్రా, మిలమిలా మెరుస్తున్న పొత్తికడుపు. ఇంకా ఇంకా...

"కొత్త పర్ఫ్యూంబాగుంది" రజని స్ప్రే చేసుకుంటూ అంది.

"మనం సరే! పర్ఫ్యూం ఉంది. ఇదే పేదవాళ్ళయితే ఏం చేస్తారంటావు?" శివరాం అడిగాడు.

"పావలా మల్లెపూలతో సరిపెట్టుకుంటారు" రజని డ్రస్సింగ్ టేబుల్ దగ్గర్నించి కదిలింది. ఆమె నడిచి వస్తుంటే, తపోభంగానికి వస్తున్న అప్సరసలా కనిపించింది శివరాంకి.

పక్కన పడుకొని శివరాం ఛాతి మీద వేళ్ళుకల్ని రింగులు తిప్పుతూ మెల్లగా మత్తుగా అతని చెవిలో రజని అంది "ఈ రాత్రేకాదు, రేపు పగలూ మనదే!"

"అవును. పిల్లల్ని జూకి తరిమేస్తున్నావుగా! గుడ్ ఐడియా!"

"ఏం చేద్దాం! అవసరం అన్నీ నేర్పిస్తుంది!" రజని నవ్వింది. చాలా అందంగా నవ్వింది. శివరాం

**ఇప్పుడు మీరు సెంచర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు.**

కళ్ళకి కేవలం రజని మాత్రమే అంత అందంగా నవ్వుతుంది.

"ఓకే! వాటే స్మయిల్!" శివరాం మరింత దగ్గరగా లాక్కున్నాడు ఆమెను. రజని రిమోట్ కంట్రోల్‌తో టివి ఆఫ్ చేసింది.

ఆ గదిలో వారి ఊపిరుల సంగీతకచేరీ ప్రారంభమైంది. అది వారి మొదటి కలయికకాదు. కానీ, ప్రతీదీ మొదటిదానిలానే ఉంటుంది వారిద్దరికీ. శివరాంలో ఓ కళ ఉంది. ఓ వీణలా, ఓ ఫిడేలులా, ఓ మృదంగంలా రజనిని మార్చేసి ఆమెలో రకరకాల రాగాలూ, స్వరాలూ పలికిస్తాడు. రజనికీ ఆ సంగతి తెలుసు. అందుకే ఆమె వీణలా మూర్ఛనలు పోతుంది. ఫిడేలులా రాగాల వగలు పోతుంది. మృదంగమై పరవశించి పోతుంది.

"ఓకే! శివా! మై డార్లింగ్" తమకంతో కళ్ళు మూసుకొని తన చేతుల్ని అతని వైపుపై బిగిస్తోంది.

శివరంజని రాగం శ్రుతి తప్పకుండా మ్రోగింది ఆమె చెవిలో.

ఆ రాత్రి శివరాత్రే అయ్యింది వాళ్ళకి.

* * *

మర్నాడు సాయంత్రం ఐదవుతోంది.

"లేవండి. పిల్లలొచ్చేటయిమయింది" రజని అంది.

అతని జుట్టు ఉంగరాలు తిప్పుతూ.

"ఉహూ ఓపికలేదు. నువ్వే పక్కకు నెట్టెయి" శివరాం నీరసంగా అన్నాడు.

"కాస్తన్నా ధ్యాస ఉండాలి. నేను చెప్తే వినరుకదా! మీ టర్మయిపోయింది మాష్టారూ! అయినా ఆటకి స్టామినా ముఖ్యం. పార్టీ దాటారు కదా, ఇంకా నాలుగూ, ఐదూ అంటే ఎలా?" రజని నవ్వింది.

నిజమే రజనీ! కానీ ఏం చెయ్యను? వారం రోజుల తర్వాత కనబడేసరికి రెచ్చిపోయి ఆడేశాను' ' శివరాం నవ్వుతూ అన్నాడు.

"ఆహా! అలాగా! ఇంతకీ ఇది ఫాస్టుపిచ్చా లేక స్పిన్‌పిచ్చా?"

"అంతడి డిటైల్డ్‌గా చెప్పలేను గానీ, మొత్తానికి ఫాస్టుబవులింగ్‌కీ, హార్డ కిట్టింగ్‌కీ, బాగా సూటవుతుంది" శివరాం కన్నుగీటాడు.

యూనాటీ! ఏయ్! ఏమిటది? చేతులూరుకోవా?" ఇంతకీ... మళ్ళీ ప్రయాణమెప్పుడో?"

"రేపు రాత్రికి. లండన్ వెళ్తున్నాను. ఈసారి ఓ పదిహేను రోజుల విరహం!" నవ్వాడు శివరాం!

శివరాం లండన్‌నుంచి ఆవేళే వచ్చాడు. పదిహేను రోజుల తర్వాత.

ఆ రాత్రి రజని ఉత్సాహంగా లేదు.

"రజనీ! ఏమిటంత డల్‌గా ఉన్నావు?" శివరాం కుశలమడిగాడు.

"ఏమీలేదు. గుడ్‌నైట్."

"అరె! సంగతేమిటో చెప్పచ్చుగా! మొన్న నేను ఫోన్‌చేసినప్పుడూ సరిగ్గా మాట్లాడలేదు నువ్వు. ఎందుకా కోపం?"

"చెప్పాలా" రజని అతని కళ్ళల్లోకి చూసింది.

"ప్లీజ్!" శివరాం రిక్వెస్ట్ చేశాడు మళ్ళీ!

"మీరు మళ్ళీ గడ్డికరవటం మొదలుపెట్టారు!" లేచి కూర్చుందా రజని.

"అంటే?"



"వివరంగా చెప్పాలా? మళ్ళీ ఎవత్తితోనో కక్కుర్తి పడ్డారు. నాకు రోగం తెచ్చి అంటించారు. ఛీఛీ!"

"నోనో! నేన్నమ్మను" శివరాం డబాయించాడు.



ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు..



"ఏంటి నమ్మరుమీరు?" రజని నిలదీసింది.

అతను నాలిక కరుచుకున్నాడు

"అదే... నీకు.. డిసీజా? నో! శివరాం సీలింగ్ కేసి చూస్తున్నాడు."

"మరి? గాల్లో వచ్చి అంటుకుందానాకు? మీరు నన్ను ఇన్సల్ట్ చేస్తున్నారు" రజని కోపం తారాస్థాయికి వెళ్ళింది.

కాస్సేపు మౌనం ఇద్దరి మధ్య గోడకట్టింది.

"ఛీఛీ! అంతామోసం!" శివరాం చిరాగ్గా కదిలాడు.

"మళ్ళీ అదేమిటి?" రజనికి అర్థంకాలేదు.

"సరే! నిజం చెప్తున్నాను. విను మొన్న సింగపూర్ వెళ్ళినప్పుడు, ఓ బాంబే ఫిలింస్టార్ పక్క రూంలో దిగింది. కక్కుర్తిపడ్డాను. నిజమే! నేనూ మందు పుచ్చుకోవాల్సి వచ్చింది. కానీ, నీకు సోకుతుందనుకోలేదు. సారీ!"

శివరాం నిజం ఒప్పుకోవటంతో రజని కాస్త శాంతించింది.

మళ్ళీ శివరామే అన్నాడు. "రియల్లీసారీ! మందు పుచ్చుకున్నావా లేదా ఇంతకీ? ఏముంది? నాలుగు ఇంజక్షన్లు. అంతేగా!"

"పుచ్చుకున్నాను లెండి! వెధవ ఇంజక్షన్లు. తప్పుతుందా? ఇది ఎన్నోసార్లో?! నా సంగతి సరే. కానీ, పాపం ఆ కుర్రాడు సుధాకర్... ఎప్పుడూ ఇంజక్షనే తీసుకోలేదట లైఫ్‌లో! చాలా బాధపడ్డాదు!" అనేసి నాలిక్కరుచుకుంది రజని.

వచ్చేవారం మరో

సెంటర్ సెన్సేషన్